# GHOST STORY

## 1978వ సంవత్సరం జనవరి 15వ తేది......

సౌత్ ఆఫ్రికాకు చెందిన ఒక ఆర్మీ డిక్టేటర్, లండన్‌లోని హీత్రో విమానాశ్రయంలో దిగాడు. బ్రిటిష్ ఉన్నతాధికారులు తగిన మర్యాదలతో ఆయన్ని రిసీవ్ చేసుకున్నారు.

డిక్టేటర్ ముఖంలో జెట్‌లాగ్ వల్ల ఏర్పడ్డ బడలిక కనిపిస్తున్నది. కొద్దిగా ఫ్రెషప్ అయితే బాగుంటుందని అనిపించిందతడికి. వివిపి రేంజ్‌లో ఉన్న బాత్‌రూమ్ వైపుకు దారి తీశాడు. బాడీగార్డ్స్ అతడ్ని అనుసరిస్తూ వచ్చి, బాత్‌రూమ్ బయట నిలబడిపోయ్యారు.

డిక్టేటర్ లోపలకు ప్రవేశించాడు.

కొద్ది నిముషాల తరువాత...

చిరునవ్వుతో బయటకు వచ్చాడు. సేద తీరిన అతడి ముఖంలో తాజాదనం కనిపిస్తున్నది. రేంజ్‌లో ఉన్న ఒక సోఫాను సమీపించి రిలాక్సింగ్‌గా కూర్చున్నాడు.

మరుక్షణం ఒళ్ళు జలదరించేట్లు అతడు పెట్టిన పెను కేక రేంజ్ అంతటా ప్రతిధ్వనించింది.

దడదడలాడుతున్న గుండెతో సోఫాలోంచి ఎగిరి కిందపడ్డాడు. తలమీద ఉన్న ఆర్మీ క్యాప్ దూరంగా పడిపోయింది. బాడీగార్డ్స్ వెంటనే ఎలర్టయ్యారు. వారి చేతుల్లోని ఆటోమేటిక్ గన్స్ పొజిషన్లోకి వచ్చాయి. కాని ఆశ్చర్యంగా అక్కడ డిక్టేటర్ వెంట వచ్చిన బృందం తప్ప కొత్త వాళ్ళెవరూ కనిపించలేదు. మరి— కనిపించని ఆ శత్రువెవరు?

తేరుకున్న డిక్టేటర్, ఆ సోఫాలో ఎవడో ఉన్నాడు. నేను వాడి ఒళ్ళో కూర్చున్నాను. ఒక మంచు దిమ్మ మీద కూర్చున్న అనుభూతితో నాకు శరీరం గగుర్పొడిచింది అని అన్నాడు.

బాడీగార్డ్స్ సోఫాను అంగుళం అంగుళం శోధించారు. మెటల్ డిటెక్టర్స్‌తో రేంజ్ అంతా వెతికారు. ఏ విధమైన క్లూ దొరకలేదు.

## 1980, మార్చి 27వ తేది.

ప్రఖ్యాతి చెందిన ఒక అమెరికన్ పాప్‌సింగర్ హీత్రో ఎయిర్‌పోర్టులో దిగింది. లండన్‌లో తన ప్రోగ్రాం ఏర్పాట్లను గురించి వచ్చిందామె. అది రాత్రి సమయం. ఎయిర్‌పోర్ట్ దీపకాంతులతో వెలిగిపోతున్నది. ఆ కాంతుల వెనక చిక్కటి చీకటి తెరలు దిగంతాలకు వ్యాపిస్తున్న పెను భూతంలా కనిపిస్తున్నాయి. ప్రయాణికులు అక్కడక్కడ కనిపిస్తున్నారు.

సడన్‌గా వెనక ఏవో అడుగుల చప్పుడు.

వెనక్కు తిరిగి చూసింది. దూరంగా తాను దిగిన విమానం తప్ప ఇంకేమీ కనిపించలేదు. విమానం చిన్నగా హాంగర్స్ వైపుకు కదులుతున్నది. పాప్‌సింగర్, టెర్మినల్ బిల్డింగ్‌కు దారితీసే కారిడార్‌లోకి ప్రవేశించింది. అంతా నిర్మానుష్యంగా ఉంది. ఈ సారి ఆమె వెనక అడుగుల చప్పుడు మరింత స్పష్టంగా వినిపించింది. గిరుక్కున వెనుదిరగబోయేంతలో చల్లటి మంచుతెర ఆమెను స్పృశించింది. తన చుట్టుప్రక్కల వాతావరణంలోని ఈ మార్పు ఆమెకు స్పష్టమైంది. ఆమె రియాక్టయే లోపల, అదృశ్యంగా ఉన్న మంచు హస్తాలేవో ఆమె గొంతులో జొరబడి రొమ్ముల నందుకున్నాయి. ఊహించని ఈ సంఘటనకు ఆమె బిత్తరపోయింది. విదిలించుకొని ముందుకు పరుగెత్తబోయింది. కాని ఆమె పాదాలు నేలకంటుకుపోయినట్లుగా స్వాధీనంలోకి రాలేదు. ఆ చల్లని చేతులు ఆమెను బలంగా పొదివి పట్టుకొని కారిడార్ పక్కనే ఉన్న మొక్కల మధ్యకు లాక్కెళ్ళాయి. భరించలేని ఆ చల్లదనానికి ఆమె శిలాప్రతిమే అయింది. భయంతో కంఠం మూగబోయింది. కనిపించని ఆ శక్తిని ఎలా ప్రతిఘటించాలో ఆమెకర్థం కాలేదు. శరీరం మీద గౌను, కళ్ళముందే తొలగిపోయి గాలిలోకి లేచి దూరంగా పడిపోయింది. కనిపించని పెదవులు ఏవో, ఆమె పెదవులను అందుకున్నాయి. ఆ చల్లదనానికి పెదవులు జివ్వుమన్నాయి. మంచు హస్తాలు ఆమె పరువాల పొంకాన్ని నిర్దాక్షిణ్యంగా స్పృశిస్తున్నాయి. కాళ్ళను గట్టిగా దగ్గరకు ముడుచుకోబోయింది.

క్రోధంతో అదృశ్య వ్యక్తి ఆమె రొమ్మును గాయపరిచాడు. వెంటనే రొమ్ముమీద గోళ్ళతో చీల్చినట్లుగా రక్తపు చార ఏర్పడింది. ఆమె తొడలు బలవంతంగా విడదీయబడ్డాయి. మరుక్షణం అదృశ్యశక్తి ఆమెలోకి చొచ్చుకుపోయాడు. వెంటనే ఆమెకు స్పృహ తప్పింది.

## 1981వ సంవత్సరం.

అమెరికన్ 'పాన్ ఆమ్' ఎయిర్‌లైన్సుకు చెందిన ఎయిర్‌హోస్టెస్, ఫ్లయిట్ డ్యూటి పూర్తి చేసుకొని హీత్రో ఎయిర్‌పోర్టులోని రెస్టురూమ్ వైపుకు బయలు దేరింది. కొద్ది దూరం నడిచిన తరువాత ఆమె నెవరో వెంబడిస్తున్నట్లు అనుమానం కలిగింది.

అనుమాన నివృత్తికి కొద్ది అడుగులు ముందుకు వేసింది. వెనక అడుగుల చప్పుడు స్పష్టంగా వినిపించింది. వెనక్కు తిరిగి చూసింది. ఎవరూ కనిపించలేదు. భయంతో గబగబ అడుగులు వేసింది. వెనక అడుగుల వేగం పెరిగింది. టక్‌టక్‌మంటూ అడుగుల శబ్దం మరింత దగ్గరవ సాగింది. కంపిస్తున్న శరీరంతో టాక్సీ స్టాండు వైపుకు పరుగెత్తింది.

ఎవరో పరుగెత్తుతూ తరుముకొస్తున్నట్లుగా అడుగుల శబ్దం అధికమైంది. ఆమెకు ముచ్చెమటలు పోస్తున్నాయి. కాళ్ళలో శక్తి క్షీణించసాగింది. హఠాత్తుగా అదృష్ట దేవత కరుణించినట్లుగా కారు పార్కింగ్ ప్లేసులో ఒక జంట కనిపించింది.

"నన్నెవరో తరుముకొస్తున్నారు— ప్లీజ్

మహావాది హనుమంతరాయలు

సేవ్‌మి!'' వగరుస్తూ అరిచింది. అదే క్షణంలో ఆ జంట ముఖాల్లో కూడ భీతిని గుర్తించిందామె.

''మమ్మల్ని కూడ ఇంతక్రితం ఏదో అదృశ్య రూపం వెంటబడి తరిమింది. అందువల్ల నలుగురూ తిరిగేచోటు కదా అని ఇక్కడ నిలబడ్డాం'' అన్నారు వాళ్ళు అదే సమయంలో తన పక్కన ఎవరో నిలబడి గట్టిగా శ్వాసపీలుస్తున్నట్లుగా ఆమెకు వినిపించింది.

ఆ శ్వాస శబ్దం చుట్టుపక్కల వాళ్ళకు కూడా వినిపించింది.

ఈ రకమైన సంఘటనలు గత ఇరవై సంవత్సరాలుగా హీత్రో ఎయిర్‌పోర్టులో జరుగుతున్నాయి. ఇక్కడ పనిచేసే మహిళలను ఈ ఘోస్ట్ బాగా పీడించేది.

మెయిన్ బిల్డింగ్ లోని మూడవ నెంబరు లిఫ్ట్‌లో ఘోస్టు ఉన్నట్లుగా చాలమంది స్త్రీలు అధికారులకు ఫిర్యాదు చేసారు. చాలమంది స్త్రీలను మానభంగం చెయ్యటానికి ఈ ఘోస్ట్ ప్రయత్నించింది. బ్రిటిష ప్రభుత్వం ఈ సంఘటనల మీద దర్యాప్తుకు ఆదేశించింది. దాదాపు ఇరవై సంవత్సరాల క్రితం ఒక 'డిసి—3' విమానం సాంకేతిక లోపం వల్ల హీత్రో ఎయిర్‌పోర్టులో మంటల్లో కాలిపోయింది. అందులో ఉన్న ఇరవై రెండు మంది పాసెంజర్లు, నలుగురు సిబ్బంది అగ్నికి ఆహుతి అయ్యారు. అప్పటి నుంచి ఈ సంఘటనలు మొదలయ్యాయని తేలింది. ఈ ఘోస్టును పారద్రోలటానికి ప్రభుత్వం మతాధికారులచే ఎన్నో ప్రార్థనలు చేయించింది. కాని ఫలితం కనిపించలేదు.



## మేకప్ లేకుండా మాధురీ దీక్షిత్

నానాపటేకర్ దర్శకత్వంలో నిర్మితమవుతున్న 'ప్రహార్' చిత్రంలో మాధురీ దీక్షిత్‌ని మేకప్ లేకుండా నటించమన్నాడు పటేకర్.

కాస్త తటపటాయించి, గ్లామర్ దెబ్బ తింటుందేమోనన్న అనుమానంతో కొంచెం లైట్‌గా మేకప్ వేసుకుని సెట్‌లోకి వచ్చింది మాధురి.

ఆ కాస్త మేకప్ కూడా వద్దు చెరిపేసుకుని మొహం కడుక్కొని మరీ రమ్మన్నాడు నానాపటేకర్.

# కామపిశాచి

